

## జిల్లా ఫొటో ఓటర్ల జాబితా విడుదల

**- మొత్తం ఓటర్లు 15,45,666 - 4,5 డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు**



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జిల్లా ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని, మొత్తం ఓటర్లు 15,45,666 ఉన్నారని, ఇందులో 7,63,671 మంది పురుషులు, 7,81,887 మంది స్త్రీ లు, 108 మంది ట్రాన్స్ జెండర్ లు కలరని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయంలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి జిల్లా ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని, జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్‌లు, తహశీల్దార్, ఆర్డిఓ కార్యాలయాల వద్ద ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాను ప్రజల పరిశీలనార్థం ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాలలో ఫారం 6, 7, 8 ప్రింటింగ్ ఫారాలు ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీలలో ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాల్లో బల్క్‌గా ఫారాలు ఇవ్వడం, స్వీకరించడం జరగదని తెలిపారు. ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాలో ఏవైనా పొరపాట్లు, తప్పిదాలు ముద్రించబడినా, జాబితాలో ఉన్నవారు ఏవైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్ళినా, అనర్హులైన ఓటర్ల వివరాలను సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ల దష్టికి తీసుకువచ్చి తప్పిదాలు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయుటలో ప్రజలు సహకరించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కోరారు. 2023 డిసెంబర్ 26న క్లైములు, ఆక్షేపణలపై విచారణ పూర్తి చేయడం, 2024 జనవరి 1న డేటాబేస్‌లో వివరాలను అప్‌లోడ్ చేసి, 2024 జనవరి 5న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎలెక్షన్ సెల్ సూపరింటెండెంట్ బ్యూలా, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి పరదేశి, భాస్కర్‌లు, బిజెపి ఆలూరి శ్రీనివాస్, టిడిపి ఎస్.సురేంద్ర కుమార్, రాజ నరసింహులు, వైసిపి ఉదయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే ..**

## 'జగనన్నకు చెబుదాం' : జెసి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**ప్రజాశక్తి- బంగారుపాళ్యం:** ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపడుతున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో ఇన్చార్జ్ తహశీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జెసి శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రారంభించిందని అన్నారు. ప్రజలు వారివారి సమస్యలను ఆర్జీల రూపంలో అందజేస్తే పరిష్కరించి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భూసమస్య, నిరుపేదలకు ఇంటి స్థలాలపై అర్జీలు అందుతున్నాయని త్వరలోనే అర్హులందరికీ ఇంటి స్థలాలు అందేలా, భూసమస్యలు రీ సర్వేలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సీఈవో ప్రభాకర్ రెడ్డి, ఆర్డీవో మనోజ్ రెడ్డి, రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, సింగల్ విండో చైర్మన్ దత్తురెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, సర్పంచులు ఉమాదేవి, వాణి, ప్రియ పాల్గొన్నారు

**ముస్లిం సమస్యలను పరిష్కరించండి : జిల్లా వక్స్ బోర్డ్ కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్**

ముస్లిం సమస్యలను పరిష్కరించాలని జిల్లా వక్ఫ్బోర్డు కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ జెసిని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన జగనన్నకు చెబుదాం సమావేశంలో జెసి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఇందిరమ్మ కాలనీలో ముస్లింలకు కేటాయించిన షాదీ మహల్ స్థలానికి దారి లేకుండా చేశారని, జామ్యా మజీద్‌కు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రెండో రోజూ ఓపెన్ హౌస్



**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతిఏటా అమరవీరులైన పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని 2వ రోజు నిర్వహించారు. జిల్లా ఏఆర్ పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో జిల్లా పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శనలో ఉంచారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. పోలీసు వ్యవస్థ పనితీరు గురించి, పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధరకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాల గురించి కళాశాల, పాఠశాల విద్యార్థులు తెలుసుకున్నారు. వచ్చిన విద్యార్థులకు ఆయుధాల గురించి ఏఆర్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పనితీరు గురించి అవగాహన కల్పించారు. పట్టణంలోని స్కూల్స్, కాలేజీ విద్యార్థులు సుమారు 1000 మంది పాల్గొన్నారు.

**ప్రదర్శనలో ఉంచిన విభాగాలు..**

డాగ్ స్క్వాడ్, ఆయుధాల ప్రదర్శన, బాంబు డిటెక్షన్ స్క్వాడ్ విభాగం, కమ్యూనికేషన్ విభాగం, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం, ట్రాఫిక్ విభాగం, దిశా యాప్‌పై అవగానన, పోలీస్ ఆఫీసర్స్ కేడర్స్, ఎర్రచందనం, ఎస్ఈబీ సైబర్ క్రైమ్ ప్రత్యేకస్టాల్‌ను ప్రదర్శన చేసి సైబర్‌నేరాల పట్ల యువతలో అవగాహన కల్పించారు. పోలీస్ వాహనాల ప్రదర్శన, ఫ్రీగో వెహికల్స్, దిశా మొబైల్ రెస్ట్ రూమ్స్ వాహనము తదితర వాహనాలను ప్రదర్శనలో ఉంచారు.

## మాన్యూవల్‌లో టీచర్ల చందా వివరాలు

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఆన్‌లైన్‌లో టీచర్ల చందా వివరాలు కనిపించకపోవడంతో జిల్లా పరిషత్ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి మాన్యూవల్‌గా స్వీకరించేందుకు జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నుండీ ఉపాధ్యాయుల చందా వివరాలు స్వీకరించేందుకు ప్రత్యేకఏర్పాట్లు చేశారు. రిజిస్టేషన్, అకౌంట్స్ పోస్టింగ్ వివరాలను స్వీకరించారు. ఆన్‌లైన్‌లో కనిపించని ఉపాధ్యాయుల వివరాలను పరిశీలించిన నమోదు చేయించుకోవాలని ఇందు కోసం ఎంఈఓలు డేటా పంపాలని కోరారు. లోన్లు అప్లై చేసుకున్న ఉద్యోగులు, టీచర్లు దరఖాస్తులను, నిబంధనల ననుసరించి, దరఖాస్తులను పరిశీలించి, లోనులు మంజూరు చేయుటకు త్వరితగతిన కషి చేయాలని సిబ్బందిని జెడ్పి సీఈవో ఆదేశించారు. జడ్పీ ఆఫీస్ అకౌంట్స్ విభాగపు అధికారి బాలాజీ, ఎస్టాబ్లిష్మెంట్ రమణ ప్రకాష్, నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

**అభివృద్ధి, ఉపాధి అవకాశాలు అంతంతమాత్రమే...**

# ఉన్నా.. విడిపోయినా.. ఇదే పరిస్థితి..




**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్**

1947లో భారత స్వాతంత్ర్యం తర్వాత చిత్తూరు పూర్వపు మద్రాసు రాష్ట్రంలో భాగమైంది. ఆధునిక చిత్తూరు జిల్లా పూర్వం ఉత్తర ఆర్కాట్ జిల్లా, ఇది 19వ శతాబ్దంలో బ్రిటీష్ వారిచే స్థాపించబడింది. చిత్తూరు ప్రధాన కార్యాలయంగా ఉంది. 1 ఏప్రిల్ 1911న జిల్లా చిత్తూరు జిల్లా, ఉత్తర ఆర్కాట్ జిల్లాగా విభజించబడింది.

చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక మూడు సరిహద్దు రాష్ట్రాల సంస్కతి, సంప్రదాయాల కలయికతో ఏప్రిల్1, 1911న ఏర్పాటైంది. ఇది తమిళనాడులోని పాత ఉత్తర ఆర్కాట్ జిల్లా నుండి చిత్తూరు, పలమనేరు, చంద్రగిరి తాలూకాలు, కడప జిల్లాలోని మదనపల్లి, వాయల్పాడు తాలూకాలు, పుంగనూరు, శ్రీకాళహస్తి, పుత్తూరు, పాత కార్వేటినగర్ ఎస్టేట్‌లోని మాజీ జమీందారీ ప్రాంతాలను కలిగి ఉంది. తరువాత, నార్త్ ఆర్కాట్ జిల్లాలోని కంగుండి తాలూకా 22 గ్రామాలను మినహాయించి 1928 డిసెంబర్ 1న పలమనేర్ తాలూకాకు బదిలీ చేయబడింది. ఈ తాలూకా ప్రావిన్సులు, రాష్ట్రాల (ఎన్‌క్లేవ్‌ల శోషణ) ఆర్డర్ ప్రకారం మైసూర్ (కర్ణాటక) రాష్ట్రంలోని ఎన్‌క్లేవ్‌లుగా ఉన్న ఎనిమిది గ్రామాలను కూడా పొందింది 1950.

జిల్లా అధికార పరిధిలో తదుపరి పెద్దమార్పు 1 ఏప్రిల్, 1960న జరిగిన పటాస్కర్ అవార్డు ఫలితంగా భాషా ప్రాతిపదికన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ఫలితంగా తిరుత్తణి తాలూకాలోని చాలా భాగం చెంగల్పట్టు జిల్లాకు బదిలీ చేయబడింది. బదులుగా తిరువళ్లూరు తాలూకాలోని 76 గ్రామాలు, తమిళనాడులోని చెంగల్‌పట్టు జిల్లా పొన్నేరి తాలూకాలోని 72 గ్రామాలు, పుత్తూరు తాలూకాలోని 17 గ్రామాలు, తిరుత్తణి తాలూకాలోని 19 గ్రామాలతో కూడిన సత్యవేడు తాలూకా చిత్తూరు జిల్లాలో చేర్చబడ్డాయి. అదే తేదీ నుండి పలమనేరు తాలూకా నుండి 220 గ్రామాలను, తమిళనాడులోని సేలం జిల్లా కష్ణగిరి తాలూకా నుండి మూడు గ్రామాలను కుప్పం ఉపతాలూకాగా చిత్తూరు తాలూకా నుండి 145 గ్రామాలను బంగారుపాలెం సబ్-తాలూకాకు బదిలీ చేస్తూ కుప్పం, బంగారుపాలెం ఉప తాలూకాలు ఏర్పడ్డాయి. తాలూకా తదనంతరం, కుప్పం, బంగారుపాలెం పూర్తిస్థాయి తాలూకాలుగా చేయబడ్డాయి. జిల్లాలోని తాలూకాలు 1985లో 66 రెవెన్యూ మండలాలుగా పునర్వ్యవస్థీకరించబడ్డాయి. మళ్లీ జిల్లా 31 మండలాలు, 4 రెవెన్యూ డివిజన్‌లతో ఏప్రిల్4, 2022న పునర్వ్యవస్థీకరించబడింది.

**అభివృద్ధి అంతంతమాత్రమే...**

చిత్తూరు జిల్లా కలసి ఉన్న విడిపోయినా జిల్లా కేంద్రంలో అభివృద్ధికి నోచుకోలేదు. పేరుకే జిల్లా కేంద్రంగా మిగిలిపోయింది. కలెక్టర్, జిల్లా ప్రధాన కేంద్రాలు జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఉన్నప్పటికీ తిరుపతి కేంద్రంగా యూనివర్శిటీలు ఏర్పడాయి. నగర విస్తరణకు జరిగింది. చిత్తూరులో ఒక్క యూనివర్శిటీ కూడా లేదు. విజయ సహకార డెయిరీ న్యూట్రిన్, సహకార షుగర్‌ఫ్యాక్టరీ మూతపడ్డంతో ఉపాధి అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయి. ఉపాధి కోసం నిరుద్యోగ యువత చెన్నై , బెంగుళూరు పరుగులు తీయాల్సి వస్తోంది. నిత్యం తాగునీటి కోసం అల్లాడుతున్న చిత్తూరు నగర వాసులు దాహార్తిని తీర్చేలా అడవిపల్లి రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా ఎన్‌టిఆర్ జలాశయానికి నీటి తీసుకొచ్చేలా రూపకల్పన చేసిన నిధుల కొరతతో పనులు ముందుకు సాగడం లేదనే చెప్పాలి. చిత్తూరు తాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు యూనివర్శిటీ ఏర్పాటు చేయాలంటూ సుదీర్ఘ కాలంగా చిత్తూరు వాసులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లా విడిపోయి 31 మండలాలతో ఏర్పడిన చిత్తూరు జిల్లాను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలనే డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపడంతో పాటు, యూనివర్శిటి ఏర్పాటు, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరుతున్నారు. మామిడి, టమోటా రైతులను అదుకొనేలా గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాగం కోరుతోంది.

## ప్రమాద నివారణ చర్యలు చేపట్టండి

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జిల్లాలోని జాతీయ రహదారులతో పాటు ఇతర ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో చిత్తూరు జిల్లా రోడ్డు సేఫ్టీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుమల, కాణిపాకం తదితర రహదారుల్లో జరిగిన ప్రమాదాల్లో మరణాలు సంబవించాయన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్‌లలో తగు చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. కుప్పం- పలమనేరు జాతీయ రహదారిపై 8 బ్లాక్‌స్పాట్లు, బెంగళూరు- చెన్నై జాతీయ రహదారిపై 11, చిత్తూరు- కడప జాతీయ రహదారిపై 2, చెన్నై-తిరుపతి జాతీయ రహదారిపై 2, చిత్తూరు-తిరుపతి రహదారిపై 1, చిత్తూరు- పుత్తూరు రహదారిపై 2 బ్లాక్‌స్పాట్లను గుర్తించినట్లు వివరించారు. అదేవిధంగా మొగిలి ఘాట్ రోడ్డులో అత్యధిక ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. జిల్లాలో మొత్తం 34 బ్లాక్ స్పాట్లను గుర్తించగా అందులో జాతీయ రహదారులు 32 ఉన్నాయని మరో రెండు ఇతర రహదారులలో ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రం నుంచి ఉన్న ప్రధాన రహదారుల గురించి జిల్లా రవాణా శాఖ అధికారి నిరంజన్‌రెడ్డి వివరించారు. నేషనల్ హైవే అధికారులు పలు ప్రాంతాల్లో రోడ్లను తవ్వి విడిచిపెట్టడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో ద్విచక్రవాహన దారులు ఎక్కువ ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు. గ్రానైట్ వేస్ట్ హైవేల పక్కన వేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని సంబంధించి శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని లేకుంటే పోలీసులు తగు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. రహదారులో ప్రమాదాల భారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, హైవేస్, రోడ్లు భవనాలశాఖ, పోల్యుషన్ కంట్రోల్‌బోర్డు మైన్స్ వైద్యాధికారితో అధికారులు పాల్గొన్నారు.

## జీవనోపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

**డిఆర్‌డిఎ పిడి తులసి**



**ప్రజాశక్తి- చిత్తూరు:** స్వయం సహాయక సంఘాలు జీవనోపాదులను పెంచుకోవాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి తెలిపారు. శుక్రవారం జిల్లా సమాఖ్య సమావేశ మందిరం చిత్తూరులో నూతన జిల్లా సమాఖ్య ప్రతినిధుల ఆధ్వర్యంలో సమాఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పిడి హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. స్వయం సహాయ సంఘ సభ్యులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. సభ్యులు కేవలం వ్యక్తిగత రుణాలకే పరిమితం కాకుండా సమిష్టిగా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు చొరవ చూపాలన్నారు. స్థానికంగా ఉన్న వనరులు మార్కెటింగ్ సదుపాయాలు పరిశ్రమల స్థాపనపై సంపూర్ణ పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యాచరణకు సిద్ధం కావాలన్నారు. దీనివల్ల సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు పలువురికి ఉపాధి కల్పించవచ్చన్నారు. ఎస్ఇఆర్‌పి బ్యాంక్ లింకేజీ డీజీఎం కేశవ్‌కుమార్ మాట్లాడుతూ సంఘాల్లోని పొదుపునిధిని రుణాలుగా తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకు రుణాలపైనే ఆధారపకుండా సంఘాల పొదుపునిధుల నుంచి రుణాల పొందడంలో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలకు సంఘ సభ్యులు దూరంగా ఉండడం శ్రేయస్కరమన్నారు. సమావేశంలో కెనరా బ్యాంక్ జీఎం గణేష్, డిసిసిబి జనరల్ మేనేజర్ లిల్లీలు, స్వయం సహాయ సంఘాలకు అందించే పలు పథకాలపై వివరించారు. కార్యక్రమంలో డిపిఎంలు వెంకటేష్, రవి, పలువురు ఏపీఎంలు జిల్లా సమాఖ్య ప్రతినిధులు డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ప్రపంచ అయోడిన్ లోపం వారోత్సవాలపై ర్యాలీ

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ.ప్రభావతి దేవి ఆదేశాలతో జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో చిత్తూరు నగర పరిధిలోని గిరింపేట మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ అయోడిన్ లోపం వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. అయోడిన్ లోపం వల్ల రెండు రకాల హైపర్ థైరాయిడ్ అని హైపో థైరాయిడ్ అని వస్తుందని, అయోడిన్ ఎక్కువగా ఉండే చిలగడ దుంప, ఆకుకూరలు తీసుకోవాలన్నారు. జిల్లా ఏపిడి మియోలజిస్ట్ శ్రీవాణి, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనతో పాటు నీటినిల్వ సామర్థ్యం పెంచాలి...

**కేంద్ర జల శక్తి అభియాన్ కమిటీ బృందం ప్రశంస..**



**ప్రజాశక్తి- యాదమరి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పథకం కింద శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టడం జరిగిందని, ఉపాధి కల్పనతో పాటు నీటిని సామర్థ్యం పెంచాలని కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ బందం నోడల్ ఆఫీసర్ సచింద్ర కుమార్ పట్నాయక్ కోరారు. జిల్లాలో శుక్రవారం పలు మండలాల్లో పర్యటించారు. యాదమరి, ఐరాల, పెనుమూరు, కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ బందం నోడల్ ఆఫీసర్ సచీంద్ర కుమార్ పట్నాయక్, సైంటిస్ట్ డాక్టర్ సోమరేంద్రో సింగ్‌లు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా రెండవ రోజు తవణంపల్లి, ఐరాల, యాదమరి, పెనుమూరు మండలాల్లో పర్యటించారు. పై మండలాలలో 2022 -23, 2023- 24 సంవత్సరానికి సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా యాదమరి మండలం బుడితిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన అమత్ సరోవర్ చెరువును పరిశీలించారు. అనంతరం కుంటలు, ఫారం ఫౌండ్స్, మామిడి, పూలతోటలు, డ్వామా నర్సరీ, ఇంకుడు గుంతలు, జలజీవన్ మిషన్ వాటర్ ట్యాంక్, గ్రామా సచివాలయాలు, రైతు భరోసా, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు, జగిల్ క్లియరెన్స్‌ను పరిశీలించడంతో పాటు వర్క్ ఆర్డర్స్ యం బుక్స్‌ను పరిశీలించారు. ముందుగా తవణంపల్లి మండలం, తవణంపల్లి పంచాయతీలో మురగేష్‌శెట్టి తనపొలంలో ఉపాధి హామీ పథకం ఏర్పాటు చేసుకున్న ఫారం ఫౌండ్స్, గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను పరిశీలించి, ఫారం ఫౌండ్స్ వల్ల ఉపయోగం ఏమిటిని రైతును అడగా వర్షపు నీటిని నింపుకోవడంతో మామిడి చెట్లుకు నీరు సరాఫరా చేసుకోవడం జరుగుతుందని రైతు కమిటీ బందానికి తెలిపారు.

ఐరాల మండలం వడ్రంపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన అమత్ సరోవర్ కుంటను 2022 -2023 రూ.4.40 లక్షలు, వడ్రామ్‌పల్లి గ్రామానికి చెందిన రైతు ఎస్.వనిజకు చెందిన భూమిలో ఉపాధి హామీ పథకంతో రూ.43వేలతో ఏర్పాటు చేసిన ఫారంఫౌండ్స్‌ను, చినకాంపల్లి పంచాయతీ, చినకాంపల్లి గ్రామానికి చెందిన రైతు యం.శ్రీరాములురెడ్డి మామిడి తోటలో ఉపాధి హామీ పథకంతో రూ.2.53లక్షలతో ఏర్పాటు చేసిన డాగ్‌అవుట్ ఫారంఫొండును, కాణిపాకం గ్రామంలో రూ.71వేలతో డ్వామా నర్సరీని, కామినినాయనపల్లి పంచాయతీ గ్రామంలో రూ.17.74లక్షలతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా నిర్మించిన 20వేల లీటర్ల ట్యాంక్‌ను, కామినాయన పల్లి పంచాయతీ, కుళ్ళమపల్లి గ్రామానికి చెందిన బి.కవిత, భూమిలో ఉపాధి హామీ పథకం ద్వారా నాటుకున్నారు. అలాగే 104 మామిడి మొక్కలు, రోజా పూల మొక్కలు, 220 డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు. అలాగే యాదమరి మండలం బుడితిరెడ్డిపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన అమృత్ సరోవర్ కుంటను, 50 రోజులు పని దినాలు కల్పించాలని కమిటీ బదానికి విన్నవించుకున్నారు. అలాగే గంధర్‌నెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలం, మఠంపల్లి పంచాయతీ, గుత్తావాండ్ల వూరు హరిజనవాడకు చెందిన రైతులు మామిడి తోటలు పెంపకంను, లెక్కల పుదివాండ్ల గ్రామంలో అమత్ సరోవర్ బసవన్న కుంటను పనులను పరిశీలించారు. కేంద్ర బందం సభ్యుల వెంట డ్వామా పిడి గంగభావాని, ఎంపీడీవో శివరాజ్ ఏపీడీలు సునీల్‌కుమార్, సుబ్రహ్మణ్యం, ఏపిఓలు సంధ్యారాణి, బాల, లలిత, మీనా కుమారి, టిపి.మధు, ఐరాల మండల ఎంపిడిఓ నాగరాజు అధికారులు ఉన్నారు.



యాదమరిలో నూతనంగా నిర్మించిన చెరువును పరిశీలిస్తున్న కేంద్ర బృందం


# 29న వేమన విజ్ఞాన కేంద్రం ప్రారంభం



వేమన విజ్ఞాన కేంద్రం

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్:** తెలుగు ప్రజల ప్రాతఃస్మరణీయుడు సమాజంలోని రుగ్మతలపై అక్షరాన్ని పద్యరూపంలో ఝళిపించిన మహనీయుడు వేమన పేరిట తిరుపతి నగరంలో విజ్ఞాన కేంద్రాన్ని 29వ తేదీ ఆదివారం ప్రారంభించనున్నట్టు వేమన విజ్ఞాన కేంద్రం ట్రస్టు ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున తెలిపారు. యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం మీడియా సమావేశంలో నాగార్జునతో పాటు తిరుపతి బాలోత్సవం అధ్యక్షులు టెంకాయల దామోదరం, నడ్డి నారాయణ, పయ్యావుల గురునాథం, మునిలక్ష్మి, పసల మునిరామయ్య ప్రసంగించారు. వేమన విజ్ఞాన కేంద్రం పేరిట తిరుపతి నగరంలో కరోనా కాలం నుంచి పలు సామాజిక, సేవా, సాంస్కతిక, చైతన్య పూరిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 29వ తేదీ వేమన విజ్ఞాన కేంద్రం భవనాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రముఖ రచయిత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు, విశ్లేషకులు తెలకపల్లి రవి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, సమతా స్వాప్నికుడు వేమన పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్సీ, విద్యావేత్త విఠపు బాలసుబ్రమణ్యం ఆవిష్కరిస్తారని వారు తెలిపారు. అలాగే ప్రముఖ మార్క్సిస్టు నేత, మదనపల్లికి చెందిన న్యాయవాది దివంగత పలవలి రామకష్ణారెడ్డి పేరిట నిర్మించిన సభా మందిరాన్ని ఆయన కుమార్తె మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పలవలి కుసుమ కుమారి ప్రారంభిస్తారని, ప్రముఖ అభ్యుదయ అనువాద రచయిత ఏజీ యతిరాజులు పేరిట నిర్మించిన సభా మందిరాన్ని ఏజీ చంద్రమ్మ ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రంలో వేమన పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాలలో తిరుపతి జిల్లాలో విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న పాత్ర గణనీయమైందని అన్నారు. రాయలసీమ ప్రజానీకం, యావత్ తెలుగు ప్రజలు మహనీయుడు వేమన స్ఫూర్తితో నిర్వహించనున్న వేమన విజ్ఞాన కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం



## ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న చిత్తూరు ఎమ్మెల్యే

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నగరపాలక సంస్థ పరిధిలో శుక్రవారం మిట్టూరు-2 వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్యసిబ్బంది ఇంటి వద్దకే వచ్చి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని, మెరుగైన చికిత్స అవసరమైన వారికి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో భాగంగా నిపుణులైన వైద్యుల ద్వారా వైద్యపరీక్షలు చేయిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోగులకు మెరుగైనసేవలు అందించాలని వైద్యులు, అధికారులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మురళీకష్ణ, ఉన్నికష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, సీఎంఎం గోపి పాల్గొన్నారు.

## రేపు తిరుపతిలో రెడ్డి సంఘం వార్షికోత్సవం

**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** తిరుపతిలోని రెడ్డి భవనంలో ఈ నెల 29న ఆదివారం రెడ్డి సంఘం సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు కామసాని దేవరాజులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం 5వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ నేత



కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ నేత భాస్కర్

**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** చిత్తూరు జిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోటుగాని భాస్కర్ శుక్రవారం చిత్తూరు కలెక్టర్ షగిలి సన్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు. కాగా ఇటీవల పోటుగాని భాస్కర్ జిల్లా అధ్యక్షులుగా నియమితుల వడంతో శుక్రవారం కలెక్టర్‌ను కలిసి పరిచయం చేసుకున్నారు.

## టిడిపి సీనియర్ నేత మృతి

**ప్రజాశక్తి-వి.కోట:** మండలంలోని కుంబార్లపల్లికి చెందిన టిడిపి నేత రాజన్న(73) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజి మంత్రి అమరనాథ్‌రెడ్డి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టిడిపి నేతలు నివాళులు అర్పించారు.

## ఈ క్రాప్ సామాజిక తనిఖీ

**ప్రజాశక్తి-నగరి:** రైతులు సాగుచేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు చేసినట్లు వ్యవసాయ అధికారి రాఘవేంద్రయాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 14ఆర్‌బికెలలో ఖరీఫ్2023లో 1712మంది రైతులకు సంబంధించి 3494ఎకరాల పంట నమోదు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 29వ తేదీ వరకు ఆయా ఆర్‌బికెలలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. రైతులు జాబితా, పంట విస్తీర్ణం పరిశీలించి సరిచూసుకోవాలన్నారు. అభ్యంతరాలు ఉంటే సిబ్బంది సరిచేస్తారని పేర్కొన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్రీడాకారులకు జెర్సీలు వితరణ




క్రీడాకారులకు జెర్సీలను అందజేస్తున్న సిఐ

**ప్రజాశక్తి-నగరి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన క్రీడాకారులకు సీఐ సురేష్‌కుమార్ జెర్సిలను వితరణ చేశారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ క్రీడాకారులకు 15జతల జెర్సిలను అందజేవారు. సిఐ మాట్లాడుతూ శరీరంలో ఆరోగ్యకరమైన మనస్సు ఉంటుదని చెప్పిన స్వామీ వివేకానంద మాటాలను క్రీడాకారులు స్పూర్తిగా తీసుకోవాలన్నారు. కళాశాలకు గుర్తింపు తెచ్చేలా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధ్యాపకులు భాస్కర్‌రాజు, పిడి రెడ్డినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలు జరగకుండా చూడండి

**- తహశీల్దార్‌కు వినతి**




తహశీల్దార్‌కి విన్నవిస్తున్న ఎస్టీలు, నాయకులు

**ప్రజాశక్తి-నగరి:** ఎస్టీల భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని ఓజి కుప్పంకి చెందిన ఎస్టిలు తహశీల్దార్‌ను కోరారు. శుక్రావారం తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వైసిపి నాయకులతో కలసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని ఎస్టీలకు రెవిన్యూ అధికారులు భూములు కొనుగోలు చేసి పట్టాలు ఇచ్చారన్నారు. అయితే తమ భూముల పక్కనున్న రైతు తమ భూములు ఆక్రమించేందుకు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. తమ పట్టాభూములు తమకే చెందేలా చూడాలని తహశీల్దార్‌కి విన్నవించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పరశురాం, వైసిపి నాయకులు భాస్కర్‌రెడ్డి, మధు బాధిత ఎస్టీలు పాల్గొన్నారు.

## సిబ్బంది సమయపాలన పాటించాలి

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని ఎంపిడివో మోహన మురళీ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయాన్ని ఆకస్మికంగా ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో నిశ్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఈవో మణి, సినియర్ అసిస్టెంట్ జహార్‌ఖాన్ ఉన్నారు.

## అంగన్వాడీ సెంటర్లకు వస్తువులు పంపిణీ



**ప్రజాశక్తి-పలమనేరు:** మండలంలోని 9 అంగన్వాడీ సెంటర్లకు దాత సీతారామయ్య ఫ్యాన్లు పంపిణీ చేశారు. శుక్రవారం సిడిపివో ఇందిరా ప్రియదర్శిని చేతికి అందజేశారు. 9సెంటర్లకు అవసరమయ్యే ఫ్యాన్లు, గ్యాస్ స్టౌవ్‌లు, గ్లాసులు, జాల్స్, దేశ నాయకులు ఫోటోలు వంటి వస్తువులను పంపిణీ చేశారు. మిగిలిన అంగన్వాడీ సెంటర్లకు త్వరలో కావలసిన సామాగ్రిని పంపిణీ చేయనున్నట్లు దాత శ్రీపురం సీతారామయ్య తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నజ్మా, పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు నరసింహుల్లు పాల్గొన్నారు.

## స్థానికంగానే నాణ్యమైన వైద్యం

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** స్థానికంగానే నాణ్యమైన వైద్య అందిస్తున్నట్లు సర్పంచ్ ధనుంజయ్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని నల్లగాడు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి ఎల్లప్ప ఆధ్వర్యంలో జరిగింది. ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉషశ్రీ, నాయకులు పాలాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సాయం



సత్కరిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** ఐఐఐటికి ఎంపికైన విద్యార్థులకు నెల్లిపట్ల ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం రామారావు ఆర్థిక సాయాన్ని అందజేశారు. 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన దివ్య(557మార్కులు), జయకుమార్(556మార్కులు)లు ఐఐఐటికి ఎంపికైయ్యారు. వారిని అభినందించి, ప్రోత్సహిస్తూ హెచ్ఎం రామారావు విద్యార్థులకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మరింత ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దేవేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆడేద్దాం.. గెలిచేద్దాం

- క్రీడా ప్రతిభతో దూసుకుపోతున్న జిల్లా విద్యార్థులు
- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం జిల్లాస్థాయిలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో డీఎం పురం విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారని డీఎంపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం కేశవులు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బంధం అభినందించారు. పుత్తూరు ఎస్.ఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించి అండర్ -17 బాల బాలికల జిల్లా జట్టు ఎంపిక పోటిలో డీఎం పురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యశ్వంత్. కావేరీలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమలరాజును ఘనంగా సత్కరించారు.

**సోమల:** రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్14 విభాగంలో ఎంపికైనట్లు హెచ్ఎం తుంగ నాగరాజ తెలిపారు. గురువారం ఏర్పాడులో జరిగిన జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు కిరణ్మయి, సాయిమదన్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. నవంబరు 4, 5 ,6 తేదీలలో నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరులో జరిగే రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్లో పాల్గొంటారని పిడి కరుణానిధి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. అదేవిధంగా పుంగనూరు



కార్వేటినగరం: విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం కేశవులు

జోనల్ క్రీడలు శుక్రవారం చౌడేపల్లి మండలం విజయవాణి పాఠశాలలో ప్రారంభమైయ్యాయి. అందులో సోమల జెడ్పి పాఠశాలకు చెందిన విద్యార్థిని స్వాతి సీనియర్ గర్ల్స్ 800 మీటర్ల పరుగు పందెంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. పీడీ కరుణానిధి, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

**వెదురుకుప్పం:** జిల్లా స్థాయి అండర్17,19 సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పుత్తూరులో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు నవ్య, ఇందు, ఉమా, తరుణ్ ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. అండర్ 17 విద్యార్థులు ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పాల్గొంటారన్నారు. అదేవిధంగా అండర్ 19 విద్యార్థులు గుంటూరుజిల్లా బాపట్లలో ఈ నెల 11నుంచి 14వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. పిడి రమేష్, పాఠశాల చైర్మన్ మునికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సోమల: ప్రథమ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థిని స్వాతి



వెదురుకుప్పం: విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



సోమల: రెడ్డి కిరణ్మయి



సోమల: సాయి మదన్

## నష్ట పరిహారం ఇప్పించండయ్యా..!

**- హంద్రీనీవా బాధిత రైతు వేడుకోలు**

**ప్రజాశక్తి-గంగవరం:** భూమి కోల్పోయిన తనకు నష్టపరిహారం ఇప్పించాలని హంద్రీనీవా బాధిత రైతు అధికారులను వేడుకుంటున్నాడు. మండలంలోని గుండుగల్లుకు చెందిన బాధిత రైతు వక్కలు రెడ్డెప్ప శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తమ గ్రామంలోని 147/26లో 39సెంట్లు హంద్రీనీవా కాలువ తవ్వకాల్లో భూమిని కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు. నష్ట పరిహారం ఇప్పిస్తామన్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఐదు సంవత్సరాలుగా నిరీక్షిస్తున్నాని, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని అసహనం వ్యక్తం చేశారు. మండల అధికారులు, కలెక్టర్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారుల నుంచి స్పష్టత రాలేదన్నారు. జీవనాధారంగా ఉన్న భూమి కోల్పోయిన తనకు నష్టపరిహారం ఇప్పించాలని రైతు రెడ్డప్ప కోరారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

**ప్రజాశక్తి-కుప్పం:** ప్రతి టిడిపి కార్యకర్త సైనికుడిలా పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం కుప్పంలో టిడిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ క్రమశిక్షణ గల టిడిపి పార్టీని అధికార పార్టీ నేతలు ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. అక్రమ కేసుల్లో చంద్రబాబును ఇరికించి జైలుపాలు చేశారన్నారు. 2024 ఎన్నికల్లో దౌర్జన్యాలతో అధికారం చేపట్టాలని వైసిపి చూస్తోందన్నారు. ఆ విషయాన్ని కార్యకర్తలు దృష్టిలో ఉంచుకొని ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాబోవు ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబును లక్ష మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 'భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి'

**ప్రజాశక్తి-రామకుప్పం:** కుప్పం ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీ భరత్‌ను గెలిపించాలని ఆయన సతీమణి దుర్గ ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని కావలిమడుగు, ననియాల తండా, నారాయణపురం తండాలలో దీపావళి సందర్భంగా ముందస్తు కానుకను అందజేశారు. పసుపు, కుంకుమ, చీర కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆదరించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబురెడ్డి, చంద్రారెడ్డి, లలిత, మురుగేష్, కేశవరెడ్డి, గోవిందప్ప, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



దీపావళి కానుకలను అందజేస్తున్న దుర్గ

## వైసిపికి వచ్చే ఎన్నికల్లో తగిని బుద్ధి చెబుదాం

**- నగరి టిడిపి ఇంచార్జ్ గాలి బానుప్రకాష్**

**ప్రజాశక్తి-నగరి:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెబుదామని, టిడిపి కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని నగరి టిడిపి ఇంచార్జ్ గాలి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించి మట్లాడారు. టిడిపి మిని మ్యానిఫెస్టోని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. నగరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దిశగా ముందుకు వెళ్లాలని దిశానిర్ధేశం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాను ప్రకాష్

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ఆరుగురు అరెస్టు
- 110 గ్రాముల బంగారం, రూ. 2,25,000లు స్వాధీనం

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** ఈనెల 17వ తేదీన కుప్పం మండలం, యలజనూరు గ్రామంలో 54 సంవత్సరాల సూర్యకాంత అనే ఒంటరి మహిళను గుర్తు తెలియని వ్యక్తులు తాడుతో గొంతుకి బిగించి అతికిరాతకంగా చంపి మృతురాలి శరీరంపై ఉన్న బంగారు నగలతోపాటు ఇంటిలోని 110 గ్రాముల బంగారు నగలను, రూ.2,25,000లను దొంగలించుకుని వెళ్లారు. హత్య జరిగిన అనంతరం కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్పీ ఎస్.సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో కుప్పం అర్బన్ ఇన్స్పెక్టర్ టి.శ్రీధర్, సబ్‌ఇన్స్పెక్టర్ కెబి.శివకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందాలను ఏర్పాటు చేసి, పోలీసు జాగిలాలను, వేలిముద్రల నిపుణులతో సహాయంతో అన్ని కోణాలలో దర్యాప్తు చేశారు. సాంకేతికత సాయంతో పరిశోధిస్తూ మరోవైపు ఏర్పాటు చేసిన ప్రత్యేకబందాలతో చిత్తూరు జిల్లాలోని పాత నేరస్తులను, తమిళనాడు, కర్ణాటకలోని పాతనేరస్తులని విచారించగా కుప్పం మునిసిపాలిటికి చెందిన ఐదుగురు, తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూర్ జిల్లాకు చెందిన ఒకరిపై అనుమానం రావడంతో చాకచక్యంగా కుప్పం గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద వారిని అరెస్టు చేసి విచారించడం జరిగింది. హత్యకేసులో ప్రధాన నిందితుడైన కె.పూర్ణచందు జల్సాలకు అలవాటు పడ్డారు. గతంలో పూర్ణచందు తండ్రి కామప్ప అదే గ్రామనికే చెందిన శ్రీనివాసన్ అనే వ్యక్తి వద్ద రూ.7లక్షలు తీసుకుని కుప్పంలో ఇంటిస్థలం తీసుకున్నాడని, శ్రీనివాసన్ చనిపోయిన తరువాత అతని భార్య సూర్యకాంత సదరు డబ్బులను తిరిగి ఇవ్వమని కామప్పపై ఒత్తిడి చేయడంతో ఇంటి స్థలంను అమ్మేసి రూ.7లక్షలు సూర్యకాంతకు ఇచ్చేసాడు. సూర్యకాంత భర్త చనిపోయిన తరువాత ఒంటరిగా ఉంటూ వడ్డీకి డబ్బులు ఇచ్చి ఫైనాన్స్ నడిపేదని తెలుసుకొని పూర్ణచందు తన స్నేహితులైన సంపత్, మురళి, నవీన్ కుమార్, తిరుపతికి, దినేష్‌తో పథకం ప్రకారం 17.10.2023వ తేది ఒంటరిగా వున్న సూర్యకాంతను మాటల్లో దింపి అదును చూసుకొని త్రాడుతో గొంతు బిగించి చంపేశారు. అనంతరం సూర్యకాంత ఒంటిపై వున్న బంగారు నగలతోపాటు ఇంటిలోని 110 గ్రాముల బంగారం, రూ.2,25,000ల డబ్బులను దొంగలించారు. హత్యకు మందు గుడుపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనం కూడా దొంగతనం చేశారు. శుక్రవారం నిందితులను అరెస్టు చేసి వారి నుంచి బంగారం, డబ్బుతో పాటు రెండు ద్విచక్రవాహనలు ఒక ఒక మచ్చు కత్తిని, ఒక ఉలిని, తాడును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులను చిత్తూరు జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డులు ఇచ్చి అభినందించారు.



మహిళా హత్య కేసులో నిందితులను చూపుతున్న జిల్లా ఎస్పీ

## ఎన్డీఏకు విశ్వం పూర్వ విద్యార్థి ప్రవీణ్ ఎంపిక

**ప్రజాశక్తి - క్యాంపస్ :** యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో విశ్వం విద్యా సంస్థల పూర్వ విద్యార్థి గువ్వల ప్రవీణ్ కుమార్ ఎంపికైనట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ను ఎమ్మెల్సీ, అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎం.వీ.రామచంద్ర రెడ్డి, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి , అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి జ్ఞాపికను అందచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రరెడ్డి మాట్లాడుతూ తిరుపతి విశ్వం విద్యా సంస్థలో స్కూల్ సిలబస్ తో పాటు జాతీయ స్థాయిలో సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ ఇస్తూ అత్యుత్తమ ఫలితాలను, మార్కులు, ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండి సైనిక్, మిలిటరీ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ లో అర్హత సాధించి ఎన్‌డీఏ, ఎన్ఏ వంటి ప్రవేశ పరీక్ష ద్వారా దేశ రక్షణ విభాగంలో ఉన్నత అధికారులుగా ఎంపికవచ్చు అని తెలిపారు. గత 33 సంవత్సరాలుగా జాతియ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ పొంది జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను 1000 కు పైగ విశ్వం విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ తండ్రి నాగరాజు మాట్లాడుతూ విశ్వంలో సైనిక్ కోచింగ్ తో కలికిరి సైనిక్ స్కూల్లో సీటు సాధించి,తద్వారా ఎన్డీఏ కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ విజయానికి ముఖ్యకారణమైన విశ్వం విద్యా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కరణంభారతికి గౌరవ డాక్టరేట్

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** హిందీ ఉపాధ్యాయురాలు కరణం భారతికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్టు ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామన్ వెల్త్ పీస్ యూనివర్సిటీ యూఎస్ఏ వారు గురువారం చెన్నైలో ఓ ప్రైవేట్ సంస్థ నందు నిర్వహించిన గౌరవ డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో బంగారుపాలెం మండలం మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జాతీయ భాష (హిందీ )ఉపాధ్యాయురాలు కరణం భారతికి గౌరవ డాక్టరేట్ ను ప్రధానోత్సవం చేశారు. ఆమె ఉపాధ్యాయురాలుగా కళా రంగంలోనూ విద్యారంగంలోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాఠశాల మాస పత్రిక మంగళ విద్యా వాణి నిర్వహణలో ఎడిటర్ గా నిర్వహిస్తున్నందుకు అవార్డు వరించినదని
ఈమెకు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బందము అభినందించారు. ఈ సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో పాటు పాటు గౌరవ డాక్టరేట్ అందుకోవడం పాఠశాల ఖ్యాతి జిల్లా నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం హర్షించదగ్గ వ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ శివప్రసాద్, సంజీవి, భార్గవి, పిల్లారప్ప పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## క్రైం న్యూస్

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ దస్తగిరి కథనం మేరకు.. మండలంలోని పసలవానిమిట్టకి చెందిన దేవికమ్మ(54) బంధువులతో కార్వేటినగరంలోని పళ్లిపట్టు బస్టాండు వద్ద గురువారం రాత్రి బస్సుకోసం ఉన్నారు. అదే సమయంలో గుర్తు తెలియని వాహనం అతి వేగంగా వచ్చి ఢీ కొనడంతో దేవికమ్మకు తీవ్రగాయాలైయ్యాయి. దీంతో బంధువులు ఓ ప్రైవేటు వాహనం ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. శుక్రవారం దేవకమ్మ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు కటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ప్రమాదంలో గాయపడ్డ..

**ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు:** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ నెల 24న నెల్లేపల్లి వద్ద జరిగిన భార్యభర్తల రోడ్డు ప్రమాదంలో భర్త శేఖర్ చనిపోగా భార్య ఉష వేలూరులో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

## హౌసింగ్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

**ప్రజాశక్తి-సోమల:** అర్హులైన లబ్ధిదారులు జగనన్న ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోవాలని సదుం ఎంపిడివో ప్రసాద్ సూచించారు. సదుం మండలంలోని మొరవపల్లి పంచాయతీలో చీకలచేను, చెరువుముందర గొల్లపల్లి, గాదేవారిపల్లి, ఎస్టీ కాలనీల్లో పర్యటించారు. లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ఎంపిడివో తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఈ అరుల్‌దాస్, పంచాయతీ కార్యదర్శి లోకేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నదీమ్, సర్పంచ్ జగన్నాథం, నాయకులు రెడ్డెప్పరెడ్డి, భగీరథ రెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాశక్తి-సోమల:** పాఠశాల విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సోమల ఎస్ఐ వెంకటనరసింహులు అన్నారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ చట్టాలు ప్రజలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తాయో వివరించారు. అనంతరం ఆయుధాలను ప్రదర్శన నిర్వహించారు.

**అర్హత గల ఏ ఆడబిడ్డ**

## చదువు మానకూడదు : అభిషేక్ రెడ్డి

**ప్రజాశక్తి - క్యాంపస్ :** అర్హత గల ఏ ఒక్క ఆడబిడ్డ ఆర్థిక కారణాల వల్ల చదువు మానకూడదని ఫౌండేషన్ ఫర్ యూత్ అడ్వాన్స్మెంట్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు ఆర్.అభిషేక్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలంలోని విప్పమనుపట్టేడలో ఫౌండేషన్ ఫర్ యూత్ అడ్వాన్స్మెంట్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్వర్యంలో ఆ సంస్థ సభ్యుడు దీన దయాళ్ సహకారంతో దినసరి కూలి తో జీవనం సాగిస్తూ ఎంత కష్టమైనా తమ కుమార్తెను ఉన్నత విద్య చదివించడానికి కష్టపడుతున్న కిరణ్ కుమార్, రేఖ ల కుమార్తె కే.సరస్వతి కి ఆర్థిక చేయూతను అందించామన్నారు. గవర్నమెంట్ స్కూల్ లో 10 వ తరగతి వరకు చదివి, ఇంటర్‌లో ఎంపీసీ గ్రూప్ లో చేరి 85 శాతం మార్కులు సాధించి ఎంసెట్ లో మంచి రాంక్ తో కంప్యూటర్ సైన్స్ కోర్స్ లో సీట్ సాధించినందుకు తమ సంస్థకు గర్వంగా ఉందన్నారు. మా సంస్థ ద్వారా చిన్న బహుమతి గా పది వేల రూపాయలు విప్పమానిపట్టెడ గ్రామ పాఠశాల విద్యార్థినుల చేతుల మీదుగా సరస్వతికి అందించారు. ప్రతి సంవత్సరం ఇంటర్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యా కోర్సులో చేరి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థినులకు మా సంస్థ సహాయం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్లిప్కార్ట్ అగ్రహారంలో దీపావళి షాపోత్సవం

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ:** ఫ్లిప్కార్ట్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవ్ అక్టోబర్ 25 నుండి నవంబర్ 12 వరకూ మొత్తం 26 స్టోర్‌లలో ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్‌లోఅందుబాటులో ఉంటుందని పిఆర్‌ఓ మహేష్ తెలిపారు. 'బోలో ఫైదే కి బోలి' అనే ట్యాగ్‌లైన్‌తో తమ ట్యాగ్‌లైన్‌కు అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్‌లో అతిపెద్ద డీల్‌లను అందిస్తుందన్నారు. ఈ సంవత్సరం, గృహ, వంటగది ఉపకరణాలు, బహుమతి, పండుగ అలంకరణ వస్తువులు వంటి కొత్తగా ప్రారంభించబడిన కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించింది. పండుగ ఉల్లాసాన్ని మరింత పెంచేందుకు, రోజువారీ ఫ్లాష్ డీల్‌లు ప్లాన్ చేసినట్టు వెల్లడించారు. ఇందులో బ్రాండ్‌లు సభ్యులకు 2 కిలోల చక్కెర, అదనంగా, కిరాణా సభ్యులు లక్కీ డ్రా ఆఫర్‌లో భాగంగా సరికొత్త మహీంద్రా థార్, మొబైల్ ఫోన్‌లు, బంగారం, వెండి నాణేలతో సహా అద్భుతమైన బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ఛానెల్‌లో పండుగ స్పెషల్ డీల్స్, ఫ్లాష్ డీల్స్, పాకెట్ ఫ్రెండ్లీ డీల్స్, బ్లాక్ బస్టర్ డీల్స్, మరిన్నింటి వంటి ఆకర్షణీయమైన ఆఫర్‌ల ద్వారా వివిధ ప్రయోజనాలను పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**'స్టూడెంట్ యూనియన్' వల్లే**

## వ్యక్తిగత వికాసం: సుధాకర్ రెడ్డి

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):**

విద్యార్థి యూనియన్ వలన విద్యార్థుల్లో ఆర్గనైజింగ్ స్కిల్స్, వ్యక్తిగత వికాసం పెరిగి జీవిత లక్ష్యాలను చేరుకోవడంలో సఫలీకృతులు అవుతారని ఎస్విసిఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసీఇ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సంస్థ (ఐఇటిఈ) స్టూడెంట్ అసోసియేషన్, ఈసీఇ విభాగ స్టూడెంట్ అసోసియేషన్ సంయుక్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి స్టూడెంట్ అసోసియేషన్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.చంద్రశేఖర రావు, ఎస్వీఈసి ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. చంద్రశేఖర్ ఇసిఈ విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో అసోసియేషన్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి యూనియన్ వలన వ్యక్తిగత వికాసాన్ని అందిపుచ్చుకుని ఉద్యోగాలు పొందడంలో తగిన నేర్పరితనాన్ని సంపాదించు కోవచ్చున్నారు. అంతేకాకుండా నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను చేజిక్కించుకోవడానికి తగిన నైపుణ్యాన్ని పొందవచ్చున్నారు. అసోసియేషన్లోని సభ్యులకు పత్ర సమర్పణ, క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ఎక్స్ పో వంటి విన్నూత పోటీలు నిర్వహించడం జరుగుతుందని అసోసియేషన్ కోఆర్డినేటర్ ఎస్.సల్మా తెలిపారు.